# ప్రభాత ఉదయం

తెలుగు దినపత్రిక



## రిపోర్టర్లు కావలెను

అత్యంత ప్రజాదరణ పొందిన ప్రభాత ఉదయం
తెలుగు దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ వ్యాప్తంగా
జిల్లా, మండల మరియు నియోజకవర్గాల వారీగా
రిపోర్టర్లు కావలెను.

ఉదయం తెలుగు దినపత్రిక

సంప్రదించండి
ఫోన్: 93910 89608



సంపుటి: 2 | సంచిక: 248 | పేజీలు: 4 | వెల: రూ.3/- | శనివారం 14 డిసెంబర్ 2024 | ఎడిటర్: కోట్ల చంద్రకాంత్


# పుష్ప హీరో అల్లు అర్జున్ అరెస్ట్



### 14 రోజుల రిమాండ్.. గాంధీ ఆస్పత్రిలో వైద్య పరీక్షలు

- చంచల్‌గూడ జైలుకు తరలింపు
- హైకోర్టులో లంచ్‌మోషన్ పిటిషన్
- సోమవారం విచారిస్తామన్న హైకోర్టు
- పుష్ప అరెస్ట్‌పై పిటిషనర్ ఆందోళన
- కేసు ఉపసంహరించుకుంటానని వీడియో విడుదల
- అల్లు అర్జున్‌కు హైకోర్టులో ఊరట
- మధ్యంతర బెయిల్ మంజూరు చేసిన కోర్టు

**హైదరాబాద్, డిసెంబర్ 13 (ప్రభాత ఉదయం):** సినీ నటుడు అల్లు అర్జున్ వ్యవహారంలో రోజంతా హైడ్రామా నడిచింది. ఆయనను అరెస్ట్ చేయడం, చంచల్‌గూడ జైలుకు తరలించడం, వెంటనే హైకోర్టు మధ్యంతర బెయిల్ మంజూరు చేయడం వంటివన్నీ చకచకా సాగిపోయాయి. అరెస్ట్ చేసి జైలుకు తరలించిన అనంతరం తెలంగాణ హైకోర్టులో అల్లు అర్జున్‌కు ఊరట లభించింది. సంధ్య థియేటర్ వద్ద జరిగిన తొక్కిసలాట ఘటనలో ఆయన అరెస్టయిన క్రమంలో అల్లు అర్జున్ దాఖలు చేసిన క్వాష్ పిటిషన్‌పై విచారణ చేపట్టిన ఉన్నత న్యాయస్థానం నాలుగు వారాల పాటు మధ్యంతర బెయిల్ మంజూరు చేసింది. అల్లు అర్జున్ ఏ11గా పేర్కొన్న పోలీసులు.. మధ్యాహ్నం 1.30కి అరెస్టు చేసినట్లు రిమాండ్ రిపోర్టులో వెల్లడించారు. క్వాష్ పిటిషన్‌పై విచారణ అత్యవసరం కాదని.. సోమవారం వినాలని పబ్లిక్ ప్రాసిక్యూటర్ కోర్టును కోరారు. అల్లు అర్జున్ అరెస్టయినందున బెయిల్ కోసం అవసరమైతే మరో పిటిషన్ వేసుకోవాలన్నారు. క్వాష్ పిటిషన్‌లోనే మధ్యంతర బెయిల్ ఇవ్వాలని అల్లు అర్జున్ తరఫు న్యాయవాది నిరంజన్ రెడ్డి వాదనలు వినిపించారు.'అల్లు అర్జున్ తన ప్రతి సినిమా విడుదల రోజున థియేటర్‌కు వెళ్తారు. థియేటర్ యాజమాన్యం, నిర్మాత పోలీసులకు సమాచారం ఇచ్చారు. అల్లు అర్జున్ రాత్రి 9.40కి సంధ్య థియేటర్‌కు వెళ్లి మొదటి అంతస్తులో కూర్చున్నారు. తొక్కిసలాటలో మరణించిన మహిళ కింద అంతస్తులో ఉన్నారు' అని అల్లు అర్జున్ తరఫు న్యాయవాది కోర్టు దృష్టికి తెచ్చారు. మధ్యాహ్నం అడగ్గానే లంచ్ మోషన్‌కు అనుమతివ్వడం తప్పుడు సంకేతం ఇస్తుందని పబ్లిక్ ప్రాసిక్యూటర్ కోర్టుకు తెలిపారు. క్వాష్ పిటిషన్‌లో మధ్యంతర బెయిల్ ఇవ్వొచ్చా? లేదా? అనే అంశంపై వాదించాలని ఈ సందర్భంగా హైకోర్టు పీపీకి సూచించింది. థియేటర్‌కు వెళ్లొద్దని అల్లు అర్జున్‌కు పోలీసులు ముందుగానే సమాచారం ఇచ్చారని పీపీ కోర్టుకు తెలిపారు. భారీగా జనం ఉంటారని తెలిసినప్పటికీ అల్లు అర్జున్ వెళ్లారని వివరించారు. మధ్యంతర బెయిల్ ఇవ్వాలని క్వాష్ పిటిషన్‌లో ఎక్కడా కోరలేదని పీపీ వాదనలు వినిపించారు. క్వాష్ పిటిషన్‌పై అత్యవసర విచారణ అవసరం లేదని, సోమవారం విచారించాలని కోరారు. పోలీసులకు సమాచారం ఇచ్చినప్పటికీ తగిన

..మిగతా 2లో



# నిధుల విడుదలలో కేంద్రం చొరవ చూపాలి

- పెండింగ్‌లో ఉన్న రూ. 1800 కోట్లు తక్షణమే ఇవ్వండి
- ఏపీ నుండి వచ్చే రూ.408 కోట్లను ఇప్పించండి
- రూ. 2,547.07 కోట్ల రికవరీ ఆదేశాలు ఏకపక్షంగా ఉన్నాయి
- మరోసారి సమీక్షించి కేంద్ర ప్రభుత్వం సరైన నిర్ణయం తీసుకోవాలి
- నిర్మలా సీతారామన్ ను కోరిన సీఎం రేవంత్ రెడ్డి
- తెలంగాణకు రావాల్సిన నిధులు అందేలా చూడాలని వినతి
- కేంద్ర మంత్రులతో సీఎం రేవంత్ రెడ్డి వరుస భేటీలు
- కేంద్ర రైల్వేశాఖ మంత్రి అశ్వనీ వైష్ణవ్ తో భేటీ
- పెండింగ్ రైల్వే ప్రాజెక్ట్‌లపై సీఎం చర్చ
- కాజీపేటలో ఇంటిగ్రేటెడ్ రైల్వే కోచ్ ఫ్యాక్టరీకై విజ్ఞప్తి

2

# రాజ్యాంగం అంటే సంఘ్ బుక్ కాదు

- ఎందరో మహానుభావుల అనుభవసారం
- నెహ్రూ పేరునే ఎన్నటికీ చెరిపేయలేరు
- లోక్‌సభలో రాజ్యాంగంపై చర్చలో ప్రియాంక

**న్యూఢిల్లీ, డిసెంబర్ 13 (ప్రభాత ఉదయం):** భారత రాజ్యాంగాన్ని ఆమోదించుకొని 75వ ఏడాదిలోకి అడుగుపెట్టిన సందర్భంగా లోక్‌సభలో ప్రత్యేక చర్చ జరుగుతోంది. జమిలిపైనా ప్రభుత్వం ముందుడుగు వేయడంతో వాడీవేడీగా చర్చ సాగింది. ఎందరో మహానుభావుల అనుభవ సారం మన రాజ్యాంగం అని అన్నారు. ఇందులో విపక్షాల తరఫున కాంగ్రెస్ నాయకురాలు ప్రియాంక గాంధీ వాద్రా చర్చను ప్రారంభించారు. ఎంపీగా ఇటీవలే పార్లమెంట్‌లో అడుగుపెట్టిన ఆమె.. లోక్‌సభలో ప్రసంగం చేయడం ఇదే తొలిసారి. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అధికార భాజపా, ఆరెస్సెస్‌పై విమర్శలు చేశారు. రాజ్యాంగం అంటే సంఘ్ బుక్ కాదని ఆర్ఎస్ఎస్‌ను ఉద్దేశించి దుయ్యబట్టారు. భాజపా ఎల్లప్పుడూ గతం గురించే మాట్లాడుతుంది. కానీ, దేశ ప్రగతి కోసం ఇప్పుడేం చేస్తున్నారో వారు మాట్లాడాలన్నారు. దేశంలో జరిగే అన్నిటికీ నెహ్రూనే కారణమా? నెహ్రూ పేరును, ఆయన ప్రసంగాలను మీరు పుస్తకాల నుంచి తొలగించగలరేమో.. కానీ, స్వతంత్ర్య పోరాటంలో, జాతి నిర్మాణంలో ఆయన పాత్రను చెరిపేయలేరు' అని ప్రియాంక కౌంటర్ ఇచ్చారు.. ఈ సందర్భంగా 2017లో జరిగిన ఉన్నావ్ అత్యాచార ఘటనను ఆమె ప్రస్తావించారు. ఇలాంటి ఘటనల్లో బాధితులకు పోరాడే హక్కును రాజ్యాంగమే కల్పించిందన్నారు. ఈ సందర్భంగా అదానీ వ్యవహారంపై

..మిగతా 2లో



# చట్టం తనపని తాను చేసుకు పోతుంది

### అల్లు అరెస్ట్ విషయం తన ప్రమేయం లేదు
### మీడియాతో చిట్‌చాట్‌లో సిఎం రేవంత్ స్పష్టీకరణ

**న్యూఢిల్లీ, డిసెంబర్ 13 (ప్రభాత ఉదయం):** అల్లు అర్జున్‌ను చిక్కడపల్లి పోలీసులు అరెస్టు చేసిన ఘటన సంచలనంగా మారింది. అరెస్ట్ వ్యవహారంపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్పందించారు. ఢిల్లీలో మీడియాతో చిట్‌చాట్ నిర్వహించిన ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అల్లు అర్జున్ విషయంలో చట్టం తన పని తాను చేసుకుపోతుందన్నారు. ఇందులో తన జోక్యం

..మిగతా 2లో



# మోహన్‌బాబుకు హైకోర్టులో చుక్కెదురు

### ముందస్తు బెయిల్ పిటిషన్ వాయిదా
### జర్నలిస్టుపై దాడి ఘటనలో కేసు నమోదు



**హైదరాబాద్, డిసెంబర్ 13 (ప్రభాత ఉదయం):** నటుడు మోహన్‌బాబుకు హైకోర్టులో చుక్కెదురైంది. జర్నలిస్టుపై దాడి ఘటనలో మోహన్‌బాబు వేసిన ముందస్తు బెయిల్ పిటిషన్‌పై మధ్యంతర ఉత్తర్వులు ఇచ్చేందుకు న్యాయస్థానం తిరస్కరించింది. జల్?పల్లిలోని మోహన్ బాబు ఇంటి వద్ద జరిగిన ఘర్షణపై పోలీసులు హత్యాయత్నం కేసు నమోదు చేశారు. ఈ కేసులో పోలీసులు తదుపరి దర్యాప్తు చేపట్టకుండా, తనను అరెస్ట్ చేయకుండా ముందస్తు బెయిల్ మంజూరు చేయాలని ఆయన పిటిషన్ వేశారు. అయితే మోహన్‌బాబు అభ్యర్థనను ఉన్నత న్యాయస్థానం తిరస్కరించింది. పిటిషన్‌పై తదుపరి విచారణను న్యాయస్థానం గురువారానికి వాయిదా వేసింది.

### ఫార్ములా ఈ-కారు రేసు నిర్వహణలో
# కేటీఆర్‌పై అవినీతి ఆరోపణలు

### కేటీఆర్‌పై విచారణకు గవర్నర్ ఆమోదం



**హైదరాబాద్, డిసెంబర్ 13 (ప్రభాత ఉదయం):** తెలంగాణ రాజకీయాల్లో ఆసక్తికర పరిణామం చోటు చేసుకోనుంది. ఫార్ములా ఈ-కారు రేసులో అవినీతి ఆరోపణల నేపథ్యంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్‌ను విచారించేందుకు గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ఆమోదం తెలిపారు. దీంతో అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) ఆయనను విచారించేందుకు సన్నద్ధం అవుతోంది. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో హైదరాబాద్ వేదికగా గతేడాది ఫిబ్రవరిలో ఫార్ములా ఈ-కారు రేస్ జరిగిన విషయం తెలిసిందే. అయితే, ఈ ఫార్ములా ఈ-కారు రేసు

..మిగతా 2లో

### అత్యంత శక్తిమంతమైన మహిళగా
# నిర్మలమ్మ

### భారత్ నుంచి ముగ్గురు మహిళలకు చోటు
### ఫోర్బ్స్ 2024 జాబితా విడుదల



**న్యూఢిల్లీ, డిసెంబర్ 13 (ప్రభాత ఉదయం):** ఫోర్బ్స్ 2024 సంవత్సరానికిగాను విడుదల చేసిన ప్రపంచంలోనే అత్యంత శక్తిమంతమైన మహిళల జాబితాలో భారత్ నుంచి ముగ్గురు మహిళలకు చోటు దక్కింది. వారిలో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అగ్రస్థానం సంపాదించుకున్నారు. వాస్తవానికి ఫోర్బ్స్ జాబితాలో నిర్మలా సీతారామన్ ఉండడం వరుసగా ఇది ఆరోసారి కావడం గమనార్హం. ఫోర్బ్స్ – ప్రపంచవ్యాప్తంగా అత్యంత శక్తిమంతమైన 100 మంది మహిళల జాబితాలో నిర్మలా సీతారామన్ 28వ స్థానంలో నిలిచారు. గతేడాది ఆమె 32వ స్థానంలో ఉండగా, ఇప్పుడు మరో నాలుగు స్థానాలు ఎగబాకడం విశేషం. ఇక, భారత్ నుంచి హెచ్‌సీఎల్ కార్పొరేషన్ ఛైర్‌పర్సన్ రోష్నీ నాడార్ మల్హోత్రా ఈ జాబితాలో 81వ స్థానం దక్కించుకున్నారు. గతేడాది ఈమె 60వ స్థానంలో ఉన్నారు. బయోకాన్ వ్యవస్థాపకురాలు కిరణ్ మజూందర్ షా తాజా జాబితాలో 82వ స్థానంలో

..మిగతా 2లో

# చేసే పనులన్నీ చేసి అధికారులను బలపశువు చేస్తున్నారు

### రేవంత్‌రెడ్డి నిజస్వరూపం ప్రజలకు తెలిసిపోయింది.. రైతులంటే కాంగ్రెస్ గౌరవం లేదు : మాజీ మంత్రి కేటీఆర్



**హైదరాబాద్, డిసెంబర్ 13 (ప్రభాత ఉదయం):** రైతులంటే కాంగ్రెస్ ప్రభుత్వానికి గౌరవం లేదని, అందుకే దాడులు, అక్రమ అరెస్టు పనులన్నీ రహస్యంగా చేయించి, ఇప్పుడు కెమెరాల ముందు దొరికిపోగానే అధికారులను బలిపశులను చేస్తున్నారని సీఎం రేవంత్‌రెడ్డిపై మాజీ మంత్రి కేటీఆర్ మండిపడ్డారు. నీ నిజ స్వరూపం రాష్ట్రంలోని పేద ప్రజలందరికీ తెలిసిపోయిందని తెలిపారు. భూమి ఇయ్యను అన్నందుకు గిరిజన రైతులను జైలు లో పెట్టడం ఓకేనట.. జైలులో వారిని చిత్రహింసలు పెట్టడం ఓకేనట.. వారి కుటుంబసభ్యులను అర్ధరాత్రి ఇండ్ల మీద దాడిచేసి భయపెట్టడం, బెదిరించడం ఓకేనట.. నెల రోజులుగా వారికీ చెయ్యని నేరానికి బెయిల్ కూడా రాకుండా అడ్డుపడటం ఓకేనట.. గుండె జబ్బుతో ఉన్న పేషెంటుకు బేడీలు వేయించటం కూడా ఓకేనట అని కేటీఆర్ విమర్శించారు. చేసే దరిద్రపు పనులన్నీ

..మిగతా 2లో



## గోవా క్రికెట్ ట్రోఫీ సాధించిన
# తొడుపల్లి జూనియర్ జట్టు
### అభినందించిన కొండ పరమేష్ గౌడ్

శంషాబాద్, డిసెంబర్ 13( ప్రభాత ఉదయం) గోవా రాష్ట్రంలో ఇటీవల జరిగిన ప్రీమియర్ లీగ్ టోర్నమెంట్ లో తొండుపల్లి యూనియన్ క్రికెట్ టీం జట్టు ప్రతిభా చాటి కప్పును సొంతం చేసుకున్నది. ఆ జట్టుకు కోచ్ గ వ్యవహరించిన మల్లేష్. జట్టు కెప్టెన్ కొండ రాజు లను మున్సిపల్ బిజెపి నాయకుడు కొండా పరమేష్ గౌడ్ అభినందించి సన్మానించారు. తొండుపల్లి చిన్నారులు 700 కిలోమీటర్లు దాటి వెళ్లి గోవాలో తమ సత్తా చాటడం పట్ల ఆయన సంతోషం వ్యక్తం చేశారు. గతంలో వీరి కోసం తాను తొండుపల్లి లీగ్ మ్యాచ్లు నిర్వహించానని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో నిర్వహించే టోర్నమెంట్ల ద్వారా చిన్నారులకు ఎంతో ప్రోత్సాహం లభించి వారిలో దాగి ఉన్న నైపుణ్యత వెలుగు చేస్తున్న అనడానికి ఈ సంఘటన ఉదాహరణ అని పేర్కొన్నారు . ఈ సందర్భంగా క్రికెట్ జట్టు సభ్యులను సన్మానించారు. కార్యక్రమంలో మున్సిపల్ నాయకులు పారేపల్లి శ్రీనివాస్ గౌడ్. రాచమల్ల సురేష్ . దొడ్డ పెంటయ్య . సుధాకర్ గౌడ్. కొండా దర్శన్ గౌడ్. మహేష్. కొండ శంకర్ గౌడ్. నాగరాజు గౌడ్.నవీన్. వెంకట్.తదితరులు పాల్గొన్నారు.



అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్న కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్

## కమిటీ హాల్ నిర్మాణ పనులలో నాణ్యత ప్రమాణాలు పాటించాలి
### కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్

కూకట్‌పల్లి, డిసెంబర్ 13 (ప్రభాత ఉదయం)శేరిలింగంపల్లి నియోజకవర్గం అల్విన్ కాలనీ డివిజన్ ఎల్లమ్మబండ పరిధిలోని మహాత్మా గాంధీ నగర్ లో యాభై లక్షల రూపాయల నిధులతో నూతనంగా నిర్మిస్తున్న కమిటీ హాల్ నిర్మాణ పనులను డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ కమిటీ హాల్ నిర్మాణం నాణ్యత ప్రమాణాలతో చేపట్టి, వీలైనంత త్వరగా పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సంబంధిత అధికారులకు సూచించారు. కాలనీలో చిన్న చిన్న ఫంక్షన్లు జరుపుకోవడానికి, సమావేశాలు నిర్వహించుకోవడానికి కమిటీ హాల్ కాలనీ ప్రజలకు ఉపయోగపడుతుందని అన్నారు. కార్యక్రమంలో సమ్మారెడ్డి, శివరాజ్ గౌడ్, పోశెట్టిగౌడ్, వర్క్ ఇన్స్పెక్టర్ రవి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## నిధుల విడుదలలో
# కేంద్రం చొరవ చూపాలి

**న్యూఢిల్లీ, డిసెంబర్ 13 (ప్రభాత ఉదయం):** తెలంగాణకు రావాల్సిన నిధులు అందేలా చూడాలని కేంద్రాన్ని సీఎం రేవంత్ రెడ్డి కోరారు. ఢిల్లీ పర్యటనలో ఉన్న సీఎం రేవంత్ రెడ్డి కేంద్ర మంత్రులను కలిశారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ ను కలిసిన సీఎం రేవంత్ రెడ్డి పలు కీలక అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. తెలంగాణ రాష్ట్రానికి రావాల్సిన నిధుల విషయంలో కేంద్రం చొరవ చూపాలని సీఎం ప్రత్యేకంగా కేంద్రాన్ని కోరారు. రాజస్థాన్ పర్యటన పూర్తి చేసుకున్న సీఎం రేవంత్ రెడ్డి, ఢిల్లీ పర్యటనలో భాగంగా కేంద్ర మంత్రులతో వరుసగా భేటీ అయ్యారు. ప్రధానంగా తెలంగాణ నిధులు, రైల్వే ప్రాజెక్ట పూర్తి, పలు అంశాలపై సీఎం రేవంత్ సుదీర్ఘ చర్చలు జరిపారు. కేంద్ర రైల్వేశాఖ మంత్రి అశ్వనీ వైష్ణవ్ తో భేటీ కాగా, పెండింగ్ లో ఉన్న రైల్వే ప్రాజెక్ట్ లపై సీఎం చర్చించారు. అందులో కాజీపేటలో ఇంటిగ్రేటెడ్ రైల్వే కోచ్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేయాలని, వికారాబాద్ %-% కృష్ణ స్టేషన్ల మధ్య పూర్తిగా రైల్వే శాఖ వ్యయంతో నూతన రైలుమార్గం నిర్మించాలని కోరారు.అనంతరం కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ తో భేటీ కాగా కీలక అంశాలపై చర్చ సాగింది. వెనక బడిన జిల్లాలకు పునర్విభజన చట్ట ప్రకారం ఇవ్వాల్సిన నిధులను వెంటనే తెలంగాణకు విడుదల చేసేలా చూడాలని కేంద్ర మంత్రికి సీఎం సూచించారు. నాలుగేళ్ల నుండి పెండింగ్ లో ఉన్న రూ. 1800 కోట్లు తక్షణం విడుదల చేయాలన్నారు. ఉమ్మడి సంస్థల నిర్వహణ వ్యయం రూ.408 కోట్లను ఆంధ్రప్రదేశ్ నుండి ఇప్పించాలని కేంద్రాన్ని కోరారు.విదేశీ ఆర్థిక సహాయంతో చేపట్టిన ప్రాజెక్టులకు సంబంధించి తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ మధ్య రుణాల పంపిణీ విషయంలో తెలంగాణ నుండి ఏకపక్షంగా రూ. 2,547.07 కోట్ల రికవరీకి కేంద్రం ఏకపక్ష ఆదేశాల పై తీవ్ర నిరసన వ్యక్తం చేశారు సీఎం. అలాగే ఈ విషయంలో మరోసారి సమీక్షించి సరైన నిర్ణయం తీసుకోవాలని వినతి పత్రాన్ని కూడా సీఎం అందజేశారు. అయితే కేంద్రాన్ని సీఎం కోరగా, సానుకూల స్పందన వచ్చినట్లు తెలుస్తోంది. ఏదిఏమైనా తెలంగాణ పట్ల వివక్షత చూపకుండా, రాష్ట్రానికి రావాల్సిన నిధులు త్వరితగతిన అందేలా చూడాలని సీఎం కోరారు. సీఎం వెంట తెలంగాణ కాంగ్రెస్ ఎంపీలు కూడా భేటీలలో పాల్గొని తమ వాణి వినిపించారు.

## అత్యంత శక్తిమంతమైన మహిళగా
# నిర్మలమ్మ

మొదటి పేజీ తరువాయి...
నిలిచారు. గతేడాది కూడా ఆమె ఫోర్బ్స్ శక్తిమంతమైన మహిళగా చోటు దక్కించుకున్నారు. ఫోర్బ్స్ జాబితాలో యూరోపియన్ కమిషన్ చీఫ్ ఉర్సులా వాన్ దెర్ లెయెన్ మరోసారి అగ్రస్థానం దక్కించుకున్నారు. యూరోపియన్ సెంట్రల్ బ్యాంక్ అధిపతి క్రిస్టినా లగార్డ్, ఇటలీ ప్రధాని జార్జియా మెలోని రెండు, మూడు స్థానాలను సొంతం చేసుకున్నారు. బిల్‌గేట్స్ మాజీ భార్య మిలిందా ఫ్రెంచ్ గేట్స్ (8వ స్థానం), అమెజాన్ అధిపతి జెఫ్ బెజోస్ మాజీ సతీమణి మెకంజీ స్కాట్ (9వ స్థానం), ప్రముఖ పాప్ గాయని టేలర్ స్విఫ్ట్ (23 వ స్థానం) లాంటివారు ఈ జాబితాలో ఉన్నారు. ఇండియాలో తొలి, పూర్తిస్థాయి ఆర్థికమంత్రి అయిన నిర్మలా సీతారామన్, రాజకీయాల్లోకి రాకముందు బ్రిటన్ అగ్రికల్చర్ ఇంజినీర్స్ అసోసియేషన్, బీబీసీ వరల్డ్ సర్వీస్‌లలో కీలక పదవులు నిర్వర్తించారు. హెచ్‌సీఎల్ వ్యవస్థాపకుడు శివ్‌నాడార్ కుమార్తె రోష్నీ నాడార్ మల్హోత్రా. జులై 2020లో హెచ్‌సీఎల్ ఛైర్‌పర్సన్‌గా బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి వ్యూహాత్మక నిర్ణయాలతో కంపెనీని అగ్ర పథంలో నడిపిస్తున్నారని ఫోర్బ్స్ తెలిపింది. 1978లో కిరణ్ మజూందర్ షా బయోకాన్‌ను నెలకొల్పారు. ఆ తర్వాత కాలంలో ఆమె భారత్‌లో అత్యంత సంపన్న మహిళల్లో ఒకరుగా ఎదిగారు. బయోకాన్‌కు మలేషియాలోని జొహెూర్‌లో ఆసియాలోనే అతిపెద్ద ఇన్సులిన్ పరిశ్రమ ఉంది.

# పుష్ప హీరో అల్లు అర్జున్ అరెస్ట్

మొదటి పేజీ తరువాయి...

భద్రత ఇవ్వలేదని అల్లు అర్జున్ న్యాయవాది కోర్టు దృష్టికి తెచ్చారు. పోలీసులు కూడా భద్రత కన్నా అల్లు అర్జున్‌ను చూసేందుకే ఎక్కువ ఉత్సాహం చూపారని తెలిపారు. అల్లు అర్జున్ భద్రత సిబ్బంది తోయడంతోనే తొక్కిసలాట జరిగినట్లు బాధితుడు ఫిర్యాదు చేశాడు. ఫిర్యాదు దారుడి భార్య మరణించింది. కుమారుడు వెంటిలేటర్‌పై ఉన్నాడని పీపీ కోర్టుకు వివరించారు. అందుకే అల్లు అర్జున్‌కు ఎలాంటి ఊరట ఇవ్వొద్దని పీపీ తన వాదనలు వినిపించారు. ఈ సందర్భంగా అల్లు అర్జున్ తరపు న్యాయవాది వాదనలు వినిపిస్తూ.. 'ఎఫ్ఐఆర్‌ను పూర్తిగా కొట్టివేయాలని పిటిషన్ వేశాం. పిటిషన్‌పై విచారణ కొనసాగుతుండగానే అరెస్టు చేశారు. అందువల్ల ఈ పిటిషన్ ద్వారానే మధ్యంతర బెయిల్ ఇవ్వొచ్చని గతంలో సుప్రీంకోర్టు తీర్పులు ఉన్నందున మధ్యంతర బెయిల్ ఇవ్వాలని కోరారు. అర్ణబ్ గోస్వామి, మహారాష్ట్ర ప్రభుత్వం కేసులో బాంబే కోర్టు ఇచ్చిన తీర్పును ఉదహరించడంతో వాటి ఆధారంగా హైకోర్టు మధ్యంతర బెయిల్ మంజూరు చేసింది. జైలు సూపరింటెండెంట్ కు రూ.50వేల వ్యక్తిగత పూచీకత్తు సమర్పించాలని ఉత్తర్వుల్లో పేర్కొంది. కేసు దర్యాప్తును, సాక్షులను ప్రభావితం చేయవద్దని అల్లు అర్జున్‌ను ఆదేశించిన హైకోర్టు తదుపరి విచారణను రెండు వారాలకు వాయిదా వేసింది. రెగ్యులర్ బెయిల్ కోసం నాంపల్లి కోర్టును సంప్రదించాలని సూచించింది. అంతకుముందు తొక్కిసలాట ఘటనలో అరెస్టయిన అల్లు అర్జున్‌కి బిగ్‌షాక్ తగలింది. ఆయన్ను 14 రోజుల రిమాండ్‌కు తరలించాలని నాంపల్లి కోర్టు న్యాయమూర్తి ఆదేశాలు జారీచేశారు. దీంతో అతడిని చంచల్‌గూడ జైలుకు తరలించారు. బన్నీ రావటం వల్లే తొక్కిసలాట ఘటన జరిగిందనీ, అందుకే ఆయన్ను అరెస్టుచేశామని పోలీసులు కోర్టుకు నివేదించారు. పోలీసుల వాదనతో ఏకీభవించిన న్యాయమూర్తి అర్జునుకి రిమాండ్ విధించారు. అనంతరం చంచల్‌గూడ జైలుకు తరలించారు. చిక్కడపల్లి పోలీసులు శుక్రవారం నాడు ఆయన ఇంటి వద్ద అరెస్ట్ చేశారు. పుష్ప–2 విడుదల సందర్భంగా జరిగిన తొక్కిసలాటలో రేవతి అనే మహిళ మృతి చెందిన విషయం తెలిసిందే. అరెస్టు చేయడానికి తన ఇంటికి వచ్చిన పోలీసులకు అల్లు అర్జున్ సహకరించి స్టేషన్‌కు వచ్చారు. ఇప్పటికే సంధ్య థియేటర్ యజమానితోపాటు అక్కడ సెక్యూరిటీ వారిని కూడా పోలీసులు అరెస్ట్‌చేశారు. వైద్య పరీక్షల కోసం అల్లు అర్జున్ ను ఉస్మానియా ఆసుపత్రికి తీసుకువెళ్లారు. సంధ్య థియేటర్ వద్ద జరిగిన తొక్కిసలాట ఘటనలో అరెస్టయిన అల్లు అర్జున్‌కు వైద్య పరీక్షలు ముగిశాయి. అనంతరం ఆయన్ను పోలీసులు నాంపల్లి క్రిమినల్ కోర్టులో హాజరు పరిచేందుకు తరలించారు. గాంధీ ఆస్పత్రిలో అల్లు అర్జున్‌కు బీపీ, షుగర్ పరీక్షలతో పాటు, కొవిడ్–19 టెస్ట్ కూడా చేసినట్లు ఆస్పత్రి డిప్యూటీ సూపరింటెండెంట్ సునీల్ తెలిపారు. అన్ని పరీక్షల్లో ఆయనకు సాధారణ ఫలితాలు వచ్చాయని వెల్లడించారు. ఈసీజీ పరీక్షలు కూడా నిర్వహించామని, భద్రతా కారణాల రీత్యా ఆయనను సూపరింటెండెంట్ కార్యాలయంలో వైద్యుల పర్యవేక్షణలో పరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు. అనంతరం పోలీసులు ఆయన్ను నాంపల్లి క్రిమినల్ కోర్టుకు తరలించారు. అరెస్ట్ అంశంలో చట్టప్రకారం ముందుకెళ్తున్నామని పోలీసులు తెలిపారు. వైద్య పరీక్షల సందర్భంగా గాంధీ ఆస్పత్రికి వచ్చిన అల్లు అర్జున్‌ను చూసేందుకు ఆయన అభిమానులు, రోగులకు సహాయంగా వచ్చిన వారి బంధువులు ఎగబడ్డారు. ఫొటోలు, వీడియోలు తీస్తూ కనిపించారు. ఆస్పత్రి సిబ్బంది కూడా అల్లు అర్జున్‌ను ఫొటోలు తీసేందుకు ఆసక్తి చూపారు. అనంతరం నాంపల్లి కోర్టుకు హాజరుపర్చారు. అల్లు అర్జున్‌పై పలు సెక్షన్లలో కేసు నమోదైంది. దీంతో ఆయన తరపు న్యాయవాది హైకోర్టుని ఆశ్రయించారు. పుష్ప 2 ప్రీమియర్ షోలు ఈనెల 4న రాత్రి 9.30 గంటలకు ప్రారంభమయ్యాయి. ఈ క్రమంలో ఆర్టీసీ క్రాస్‌రోడ్డులోని సంధ్య థియేటర్ వద్దకు అభిమానులు పెద్దఎత్తున తరలివచ్చారు. సరిగ్గా అదే సమయంలో అల్లు అర్జున్ తన సతీమణి స్నేహతో కలిసి థియేటర్‌కు వచ్చారు. థియేటర్ యాజమాన్యం ముందస్తుగా ఎలాంటి భద్రతా చర్యలు తీసుకోలేదు. ఎంట్రీ, ఎగ్జిట్‌లో ఎలాంటి సెక్యూరిటీ ఏర్పాట్లు చేయలేదు. కాగా, బన్నీ రాకతో అక్కడ ఒక్కసారిగా సంభవించిన తొక్కిసలాటలో రేవతి (36) అనే మహిళ అక్కడికక్కడే మరణించగా, ఆమె కుమారుడు శ్రీతేజ గాయపడి, ఇప్పటికీ చికిత్స పొందుతున్నారు. ఇదిలావుంటే థియేటర్ వద్ద సంభవించిన తొక్కిసలాటకు గానీ, రేవతి మృతికి గానీ అల్లు అర్జున్‌కు సంబంధం లేదనీ, మృతురాలి భర్త భాస్కర్ మీడియాకు వెల్లడించారు. తమ కేసును ఉపసంహరించుకుంటున్నట్లుగా ప్రకటించారు. అయితే, కేసు నమోదుచేసి అరెస్ట్ చేశామని హైదరాబాద్ సిపి సివి ఆనంద్ వెల్లడించారు. అయితే ఈ కేసులో సినీ నటుడు అల్లు అర్జున్ హైకోర్టును ఆశ్రయించారు. చిక్కడపల్లి పోలీసులు నమోదు చేసిన కేసును కొట్టి వేయాలని కోరుతూ బన్ని హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసిన సంగతి తెలిసిందే. శుక్రవారం ఆయన్ను అదుపులోకి తీసుకున్న కొద్దిసేపటికే అల్లు అర్జున్ తరఫు న్యాయవాది దీనిని అత్యవసర పిటిషన్‌గా విచారించాలని న్యాయస్థానాన్ని కోరారు. 'అత్యవసర పిటిషన్‌ను ఉదయం 10.30 గంటలకే మెన్షన్ చేయాలి కదా' అని ఈ సందర్భంగా కోర్టు ప్రశ్నించింది. బుధవారం రోజు పిటిషన్ ఫైల్ చేశామని, క్వాష్ పిటిషన్‌ను వేసినట్లు పోలీసుల దృష్టికి కూడా తీసుకెళ్లామని అల్లు అర్జున్ తరఫు న్యాయవాది నిరంజన్ రెడ్డి కోర్టు దృష్టికి తెచ్చారు. దీనిపై స్పందించిన న్యాయస్థానం ఈ పిటిషన్‌ను సోమవారం విచారిస్తామని చెప్పింది. ప్రస్తుతం నెలకొన్న పరిస్థితుల దృష్ట్యా లంచ్ మోషన్ పిటిషన్‌గా స్వీకరించాలని పిటిషనర్ తరఫు న్యాయవాది కోరారు. బుధవారం పిటిషన్ దాఖలు చేసి, నెంబర్ అయినా.. కోర్టు సిబ్బంది బిజీగా ఉండడం వల్ల లిస్టులోకి రాకపోయి ఉండొచ్చని వివరించారు. మధ్యాహ్నం 1.30 గంటలకు లంచ్ మోషన్ పిటిషన్ విచారించాలనడం సరైనది కాదని ఈ సందర్భంగా ప్రభుత్వ తరఫు న్యాయవాది కోర్టు దృష్టికి తెచ్చారు. సోమవారం వరకూ ఈ కేసులో ఎలాంటి చర్యలు తీసుకోకుండా పోలీసులను ఆదేశించాలని అల్లు అర్జున్ తరఫు న్యాయవాది నిరంజన్‌రెడ్డి కోర్టును కోరారు.

## చట్టం తనపని తాను చేసుకుపోతుంది

మొదటి పేజీ తరువాయి...
ఏమీ ఉండదని.. చట్టం ముందు అందరూ సమానులేనన్నారు. చట్టపరమైన ప్రక్రియ జరుగుతుందన్నారు. తొక్కిసలాటలో ఒకరు చనిపోయిన నేపథ్యంలో పోలీసులు చర్యలు తీసుకుంటున్నారని.. మోహన్ బాబు విషయంలో కోర్టు ఉత్తర్వులు ఉన్నాయన్నారు. ఈ నెల 4న ఆర్టీసీ క్రాస్‌రోడ్‌లోని సంధ్య థియేటర్‌లో పుష్ప–2 బెనిఫిట్ షో సందర్భంగా వచ్చారు. ఆ సమయంలోనే ఒక్కసారిగా తొక్కిసలాట జరిగింది. ఈ క్రమంలో రేవతి అనే మహిళ మృతి చెందింది.ఆమె కుమారుడు గాయాలకు గురయ్యాడు. ఘటనలో మృతురాలి కుటుంబీకుల ఫిర్యాదు మేరకు పోలీసులు అల్లు అర్జున్‌తోపాటు పలువురిపై కేసులు నమోదు చేశారు. ఇప్పటికే ఈ వ్యవహారంలో ముగ్గురిని అరెస్టు చేశారు. అల్లు అర్జున్‌ను అరెస్ట్ చేశారు. అల్లు అర్జున్‌పై బీఎన్ఎస్ 118 (1), బీఎన్ఎస్ 105, రెడ్‌విత్ 3/5 సెక్షన్ల కింద కేసులు నమోదు చేసిన విషయం తెలిసిందే. రేవతి మృతిపై అల్లు అర్జున్ దిగ్భ్రాంతి వ్యక్తం చేయడంతో పాటు ఆమె కుటుంబానికి రూ.25లక్షల సాయం ప్రకటించారు. కుటుంబానికి అండగా ఉంటానని భరోసా కల్పించారు.

## ఫార్ములా ఈ-కారు రేసు నిర్వహణలో కేటీఆర్‌పై అవినీతి ఆరోపణలు

మొదటి పేజీ తరువాయి...
నిధుల కేటాయింపులలో భారీ అవినీతి జరిగినట్లు రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ సంస్థ ఏసీబీకి ఫిర్యాదు చేసింది. దీంతో ఈ కేసులో ఇప్పటికే ఉన్న ఇద్దరు పురపాలక శాఖ అధికారులతో పాటు అప్పట్లో రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రిగా ఉన్న కేటీఆర్‌పై కేసు నమోదు చేసేందుకు అనుమతి ఇవ్వాలని ఏసీబీ కాంగ్రెస్ ప్రభుత్వానికి లేఖ రాసింది. దీనిపై స్పందించిన ప్రభుత్వం ఇద్దరు అధికారులపై విచారణకు అనుమతించింది. అలాగే ప్రజాప్రతినిధిగా ఉన్న కేటీఆర్‌పై కేసు నమోదు కోసం అనుమతి ఇవ్వాలని గవర్నర్‌ను కోరింది. దీనిపై న్యాయ సలహా మేరకు గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ కేటీఆర్‌ను విచారించేందుకు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చారు.

## ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నాం

### శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి జగదీశ్వర్ గౌడ్



కూకట్‌పల్లి, డిసెంబర్ 13 (ప్రభాత ఉదయం) ప్రజలకు అందుబాటులో ఉంటూ ఎప్పటికప్పుడు నియోజకవర్గ స్థాయిలో ఏర్పడిన సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నామని శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జగదీశ్వర్ గౌడ్ అన్నారు. శుక్రవారం మాదాపూర్ డివిజన్ పరిధిలోని హరిజన్ బస్తిలో నెలకొన్న సమస్యలపై స్థానిక ప్రజలతో కలిసి పాదయాత్ర నిర్వహించారు. అనంతరం బస్తీలో ఉన్న సమస్యలను పరిశీలించారు. ఈ సందర్భంగా జగదీశ్వర్ గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వానికి గ్రేటర్ హైదరాబాద్ అభివృద్ధిపై చిత్తశుద్ధి ఉందని,తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం పక్క ప్రణాళికతో గ్రేటర్ హైదరాబాద్ నగరాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తుందని తెలిపారు. శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని ప్రతి గడపకు వెళ్ళి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని, ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారం చూపుతామని అన్నారు. నియోజకవర్గ పరిధిలోని ప్రతి కాలనీ, బస్తీలో అభివృధి పనులను సంబంధిత అధికారులతో త్వరగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చేల అహర్నిశలు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు నాగేష్ నాయక్, నాయకులు రాజు, కృష్ణ, గోపాల్ నాయక్, శ్రీనివాస్, సందయ్య, చౌదరి యాదయ్య, గణేష్, యాదయ్య, ప్రభు, దర్శన్, కిట్టు, సుధాకర్, రామస్వామి, జగన్, వినయ్ కుమార్, ఎస్ రాజు, ఎస్ భిక్షపతి, నరేష్, కే.ప్రభు, కే.శ్రీకాంత్, హరి, విక్రమ్, సంజయ్, జాషువా, ధనరాజ్, వినోద్, రాజేష్, ప్రేమ్ కుమార్ యాదవ్, సురేష్, హరి తదితరులు పాల్గొన్నారు.

## చేసే పనులన్నీ చేసి అధికారులను బలపశువు చేస్తున్నారు

మొదటి పేజీ తరువాయి...
రహస్యంగా చేయించి, ఇప్పుడు కెమెరాల ముందు దొరికిపోగానే అధికారులను బలిపశులను చేస్తున్నారని సీఎం రేవంత్‌రెడ్డిపై మండిపడ్డారు. నీ నిజ స్వరూపం రాష్ట్రంలోని పేద ప్రజలందరికీ తెలిసిపోయిందని తెలిపారు. ఇకనైనా క్షమాపణలు చెప్పి కేసులు రద్దు చేయాలని, రైతులను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. లగచర్ల ఘటనలో రిమాండ్ అయిన హీర్యానాయక్‌కు కంది జైలులోనే బుధవారం మధ్యాహ్నం స్వల్పంగా గుండెనొప్పి వచ్చింది. దీంతో జైలు వైద్యులు పరీక్షలు చేశారు. అక్కడే ఈసీజీ తీసి చికిత్స కోసం బుధవారం మధ్యాహ్నం 3 గంటలకు సంగారెడ్డి ప్రభుత్వ జనరల్ వైద్యశాలకు తరలించారు. సంగారెడ్డి దవాఖానలో ఈసీజీ ఇతర పరీక్షలు చేసిన వైద్యులు మందులు రాసి పంపించారు. బుధవారం రాత్రి మరోమారు హీర్యానాయక్‌కు గుండెనొప్పి రావటంతో తిరిగి సంగారెడ్డి దవాఖానకే తీసుకురాగా వైద్యులు చికిత్స చేసి పంపించారు. గురువారం ఉదయం హీర్యానాయక్ గుండెనొప్పితో తీవ్ర అస్వస్థతకు గురయ్యాడు. జైలు సిబ్బంది అతడిని అంబులెన్స్‌లో కాకుండా జైలు వాహనంలోనే చేతికి బేడీలు వేసి సంగారెడ్డి ప్రభుత్వ దవాఖానకు తీసుకొచ్చారు. సూపరింటెండెంట్ డాక్టర్ అనిల్‌కుమార్ నేతృత్వంలో వైద్యులు అశోక్, మజీద్‌ఖాన్ ఈసీజీ, 2డీ ఈకో పరీక్షలు చేయగా ఆసమయంలోనూ రైతుకు బేడీలు తీయలేదు. పరీక్షలు ముగిసిన తర్వాత మెరుగైన చికిత్స కోసం పంజాగుట్టలోని నిమ్స్‌కు తరలించాలని సూపరింటెండెంట్, వైద్యులు నిర్ణయం తీసుకున్నారు. హీర్యానాయక్ చాలారోజులుగా ఛాతి నొప్పితో బాధపడుతున్నట్టు వైద్యులు తెలిపారు. 2డీ ఈకో పరీక్ష చేయగా గుండె బలహీనంగా ఉన్నట్టు గుర్తించామని చెప్పారు. సంగారెడ్డిలో కాథల్యాబ్ లేనందున నిమ్స్‌కు రిఫర్ చేయాలని నిర్ణయించినట్టు వివరించారు. అండర్ ట్రయల్‌లో ఉన్న ఖైదీలకు సంకెళ్లు వేయవద్దని గతంలో కోర్టులు చెప్పినా అవేమీ పట్టించుకోకుండా కంది సెంట్రల్ జైలు పోలీసులు హీర్యానాయక్‌కు సంకెళ్లు వేసి దవాఖానకు తరలించటం తీవ్ర విమర్శలకు దారితీసింది. జైలు అధికారుల తీరును గిరిజన, రైతు సంఘాలు తీవ్రంగా ఖండించాయి.

## రాజ్యాంగం అంటే సంఘ్ బుక్ కాదు

మొదటి పేజీ తరువాయి...

కాంగ్రెస్ ఎంపీ పరోక్షంగా విమర్శలు గుప్పించారు. 'ఒక్కరిని కాపాడటం కోసం 142 కోట్ల మంది భారతీయుల ప్రయోజనాలను విస్మరిస్తున్నారు. సంపద, రోడ్లు, పోర్టులు, గనులు అన్నీ ఆయనకే ఇస్తున్నారు' అని మండిపడ్డారు. ప్రజల తరఫున పోరాడే ప్రతిపక్షాల గళాన్ని అణచివేసేందుకు తప్పుడు కేసులు పెడుతున్నారని దుయ్యబట్టారు. దర్యాప్తు సంస్థలను దుర్వినియోగం చేసి విపక్ష నేతలపై వేధింపులకు పాల్పడుతున్నారని ఆరోపించారు.ఇతర దేశాలతో పోలిస్తే మన స్వాతంత్ర్య పోరాటం ప్రత్యేకమైనది. సత్యం, అహింస అనే పునాదులపైనే మనం పోరాడాం. మన స్వాతంత్ర్య ఉద్యమం ప్రజాస్వామ్య గళం. దాన్నుంచి ఉద్భవించినదే రాజ్యాంగం. ఇది కేవలం డాక్యుమెంట్ కాదు.. అంబేడ్కర్, మౌలానా ఆజాద్, రాజగోపాలచారి, నెహ్రూ వంటి ఎంతోమంది నేతలు ఎన్నో ఏళ్ల పాటు తమ జీవితాలను అంకితం చేసి దీన్ని రూపొందించారు. ప్రజా హక్కులు, ప్రభుత్వానికి వ్యతిరేకంగా గళమెత్తే శక్తిని రాజ్యాంగం మనకు కల్పించింది. ఇది దేశ ప్రజలను కాపాడే 'సురక్షా కవచం'లా ఉంది. అయితే దీన్ని బద్దలుకొట్టేందుకు అధికార ఎన్డీయే ప్రభుత్వం ఎన్నో ప్రయత్నాలు చేసింది. గత పదేళ్లలో ఈ రక్షణ కవచాన్ని బలహీనపర్చింది. లేట్రల్ ఎంట్రీ, ప్రైవేటీకరణ వంటి చర్యలతో రిజర్వేషన్లను బలహీనపర్చేందుకు కేంద్రం ప్రయత్నిస్తోంది. లోక్‌సభ ఎన్నికల్లో ఎక్కువ మెజార్టీ వచ్చి ఉంటే రాజ్యాంగాన్ని మార్చాలని ఎన్డీయే భావించింది. అది జరగకపోవడంతో ఆ ప్రతిపాదనలపై వెనక్కి తగ్గింది. ఇది సంవిధాన్.. సంఘ్ రూల్ బుక్ కాదు' అని కాంగ్రెస్ ఎంపీ దుయ్యబట్టారు. కులగణన జరగాలని దేశ ప్రజలంతా కోరుకుంటున్నారని తెలిపారు.



మల్దకల్‌లో జాతర ఏర్పాట్ల సందర్భంగా ఆలయాన్ని సందర్శించిన ఎస్పీ శ్రీనివాసరావు

## మల్దకల్ శ్రీ శ్రీ శ్రీ స్వయంభు లక్ష్మీ వేంకటేశ్వర స్వామి (తిమ్మప్ప స్వామి) జాతర బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా ఎస్పీ టి. శ్రీనివాస రావు

గద్వాల జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 13(ప్రభాత ఉదయం) మల్దకల్ మండల కేంద్రంలో వెలసిన ఆదిశిల క్షేత్రం అయిన శ్రీ శ్రీ శ్రీ స్వయంభు లక్ష్మి వేంకటేశ్వర స్వామి (మల్దకల్ తిమ్మప్ప స్వామి) జాతర ఉత్సవాలు ప్రారంభం అవుతున్న సందర్భంగా అందుకు సంబంధించిన జాతర బందోబస్తు ఏర్పాట్లను శుక్రవారం జిల్లా ఎస్పీ టి. శ్రీనివాస రావు పరిశీలించారు. అందులో భాగంగా జాతరకు వచ్చే భక్తులకు ఏలాంటి ఇబ్బందులు లేకుండా ఉండేందుకు ఏర్పాటు చేసిన బందోబస్తు స్కీం ను పరిశీలించి అధికారులకు తగు సూచనలు చేశారు. భక్తుల వాహనాల కోసం అయి జ రోడ్డు, గద్వాల్ రోడ్డు, ఎల్కూర్ రోడ్డు, మద్దెకబండ రోడ్డు లో ఏర్పాటు చేసిన పార్కింగ్ ప్రదేశాలను పరిశీలించారు. అక్కడ ఇంకా ఏర్పాటు చేయాల్సిన వాటి గురించి తగు సూచనలు చేశారు. దేవాలయ పరిసరాలను, క్యూ లైన్ బారికెడ్స్ ను, ఎంట్రీ, ఎక్సిట్ ద్వారాలను, ప్రముఖుల ఎంట్రీ ప్రదేశాలను పరిశీలించారు. అనంతరం స్వామి వారిని పోలీస్ అధికారులతో కలిసి దర్శించుకున్నారు. తరవాత ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా నుండి జాతర బందోబస్తుకు వచ్చిన పోలీస్ అధికారులకు,సిబ్బందికి ఏర్పాటు చేసిన బ్రీఫింగ్ కు హాజరై జాతర బందోబస్తు సందర్బంగా తీసుకోవాల్సిన జాగ్రత్తల పై సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ సందర్బంగా ఎస్పి మాట్లాడుతూ జాతరకు సంబందించి భక్తులకు ఏలాంటి సమస్యలు తలెత్తకుండా ప్రణాళిక తో బందోబస్తు ఏర్పాటు చేయ్యడం జరిగిందనీ , 5 రోజుల పాటు రెండు షిఫ్ట్ లు గా ఏర్పాటు చేసిన బందోబస్తు లో ఎవరికి కేటాయించిన ప్రదేశాలలో వారు జాగ్రత్తగా ఉంటూ విధులు నిర్వహించాలని , షిఫ్ట్ టైం పూర్తి అయ్యే వరకు కేటాయించిన ప్రదేశాలలో ఉంటూ భక్తులకు ఏలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని, ఎక్కువ సంఖ్యలో భక్తులు, చిన్నారులు వస్తుంటారు అని వారికి గైడ్ చేస్తూ %ు% లైన్ లలో పంపి ఇబ్బందులు రాకుండా చూడాలని అన్నారు. తెప్పోత్సవం, రథోత్సవం, తో పాటూ మూడు రోజుల పాటు భక్తులు అధికంగా ఉంటారని అందుకు తగ్గట్టు బందోబస్తు ఏర్పాటు చెయ్యడం జరిగిందనీ అన్నారు. భక్తులకు ఏలాంటి ఆ సౌకర్యాలు కలుగా కుండా చూసుకోవాల్సిన బాధ్యత పోలీస్ అధికారులు, సిబ్బంది పై ఉందని అన్నారు. జాతర బందోబస్తు సందర్బంగా అధికారులకు,సిబ్బందికి వాట్సాప్ గ్రూప్ తయారు చెయ్యడం జరుగుతుందని, సిబ్బందికి కేటాయించిన ప్రదేశాలలో ఏలాంటి సమస్య తలెత్తిన వెంటనే సంబంధిత అధికారులకు తెలియజేయాలని, అందరూ కమిట్మెంట్ తో భాద్యతగా విధులు నిర్వహించి జాతరను విజయవంతంగా భక్తులు ప్రశాంత వాతావరణంలో జాతరను జరుపుకునేల చూడాలనీ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో గద్వాల్ సీఐ టి శ్రీను, శాంతి నగర్ సీఐ టాటా బాబు, ఎస్సై నందికర్, పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ముగిసిన జాతీయ సదస్సు







ఇండియన్ ఫైటో పాథాలజీ సెంటర్ సెంట్రల్ జోన్ ఆద్వర్యంలో జరిగిన జాతీయ సదస్సులో ప్రతిభ కనబరిచిన వారికి ప్రశంసా పత్రాలు అందచేసి అభినందిస్తుతున్న శాస్త్రవేత్తలు

బుద్వేల్, డిసెంబరు13( ప్రభాత ఉదయం) : రీసెంట్ అడ్వాన్స్ డ్ ఇన్ ప్లాంట్ పథాలజీ అండ్ ఇన్నోవేటివ్ అప్రోచెస్ ఇన్ ప్లాంట్ డిసీజ్ మేనేజ్మెంట్ (రాపిడ్) అన్న అంశంపై రెండు రోజుల పాటు రాజేంద్రనగర్ లోని వ్యవసాయ విశ్వ విద్యాలయం ఆడిటోరియంలో నిర్వహించిన జాతీయ సదస్సును శుక్రవారం ముగిసింది. ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం, ఇండియన్ ఫైటో పాదాలజీ సెంటర్(సెంట్రల్ జోన్), దక్కన్ సొసైటీ ఆఫ్ ప్లాంట్ పథాలజీ సంయుక్తంగా ఈ సదస్సును నిర్వహించాయి. వంటకోత అనంతరం నష్టాలను తగ్గించడంపై, మల్టీ డిసిప్లీనరీ అప్రోచెస్ పై, పర్యావరణ సమతుల్యతల గురించి ఈ సదస్సులో చర్చించారు. ప్లాంట్ పదాలజీ రంగం మరింత ఆధునికతను సంతరించుకోవాల్సిన అవసరంపై విపులంగా చర్చ జరిగింది. వివిధ పంటలకు సోకే రోగాల నిర్ధారణ, నివారణకు కూడా రిమోట్ సెన్సింగ్ అధ్యయనం అవశ్యకత గురించి వివరించారు. శాస్త్రవేత్తలు అందరు కలసి పనిచేయడం వల్ల సస్యరక్షణలో మెరుగైన ఫలితాలు సాదించడానికి వీలుంటుందని ఒక తీర్మాణం చేశారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ ఫైటో పథాలజీకల్ సొసైటీ( సెంట్రల్ జోన్ ) అధ్యక్షుడు డాక్టర్ బి.విద్యాసాగర్, డాక్టర్ జి.రమేశ్ తో పాటు వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన 150 మంది ప్లాంట్ పథాలజీ విభాగం శాస్త్రవేత్తలు, పీజీ, పీహెచ్ డీ విద్యార్థులు, వ్యవసాయ విశ్వవిద్యాలయం పాలకమండలి సభ్యులు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు. వివిధ రంగాలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు, శాస్త్రవేత్తలకు ప్రశంసా పత్రాలను అందజేసి అభినందించారు.



## రైతులను అన్ని విధాలా ఆదుకునేందుకు గత కేసీఆర్ ప్రభుత్వం ఎంతో కృషి చేసింది

గద్వాల జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 13(ప్రభాత ఉదయం) గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో తొలి సీఎం కేసీఆర్ రైతు సంక్షేమం కోసం అనేక పథకాలు ప్రవేశపెట్టి, రైతులకు అన్ని విధాలుగా ఉన్నారని జిల్లా బిఆర్ఎస్ పార్టీ నాయకులు బాసు హనుమంతు నాయుడు అన్నారు. కేటీ దొడ్డి మండలం మల్లాపురం గ్రామంలో సుంకులమ్మ అవ్వ, దేవమ్మ అవ్వ జాతర ఉత్సవాలలో భాగంగా శుక్రవారం ఏర్పాటు చేసిన గిరికబండ్ల పోటీలను బాసు హనుమంతు నాయుడు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...గత బిఆర్ఎస్ ప్రభుత్వం రైతుల అభివృద్ధే ధ్యేయంగా ముందుకు సాగింది అని అన్నారు. నేటి కాంగ్రెస్ ప్రభుత్వం రైతు సంక్షేమాన్ని గాలికి వదిలేసిందన్నారు. పంట పెట్టుబడులకు రైతు భరోసా ఇవ్వలేదని విమర్శించారు. ఈ కార్యక్రమంలో నాయకులు మోనేష్,శేఖర్ నాయుడు,శ్రీరాములు, తిరుమలేష్,రాజు నాయుడు, ముని మౌర్య,రాజు నాయుడు,ఎండి. మాజ్,శివప్పా,వడ్డే తిమ్మప్ప, రవి, రాముడు, తిమ్మప్ప,తిరుమలేష్,గోవిందు,ఆంజనేయులు,నరసింహ,కామేష్,జనార్ధన్,మల్దకల్,జమ్మన్న, నరసింహులు, రాముడు,ప్రహ్లాద్ మౌలాలి, పార్టీ నాయకులు, కార్యకర్తలు యూత్ సభ్యులు, గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పనులను పర్యవేక్షించిన కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి

కూకట్‌పల్లి, డిసెంబర్ 13 (ప్రభాత ఉదయం) కూకట్ పల్లి నియోజకవర్గం బాలానగర్ డివిజన్ పరిధి చెరబండ రాజు నగర్ లో సి ఎస్ ఆర్ నిధుల కింద గ్లాండ్ ఫార్మా కంపెనీ నిర్మిస్తున్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పనులను జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ సభ్యులు బాలానగర్ డివిజన్ కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరుగుతున్న నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తిచేసి విద్యార్థిని, విద్యార్థులకు అందుబాటులోకి తీసుకురావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంట్రాక్టర్ వెంకటేష్, సైట్ సూపర్వైజర్ వంశీ తోపాటు స్థానిక నాయకులు కె.యాదగిరి, గాలిపల్లి ఓదయ్యా, కలకుంట్ల స్వాతి, రంగంపేట్ శ్రీనివాస్ ముదిరాజ్, ప్రేమ్ కుమార్, రామచంద్ర చారి, పాలమరి రాజు, మొహమ్మద్ సోఫీ తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టులపై మోహన్ బాబు దాడి హేయమైన చర్య



సినీ నటుడు మోహన్ బాబు పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తు నిరసన వ్యక్తం చేస్తున్న రాజేంద్రనగర్ జర్నలిస్టులు



రాజేంద్రనగర్ ఆర్డీవో కార్యాలయం ఎదుట జర్నలిస్టులు

**నల్లబ్యాడ్జీలు ధరించి పిల్లర్ నెంబరు 143 నుంచి రాజేంద్రనగర్ ఆర్డీవో కార్యాలయం వరకు పెద్ద ఎత్తున నిరసన**

**సినీనటుడు మోహన్ బాబు పై కేసు నమోదు చేయాలని డిమాండ్ చేసిన వర్కింగ్ జర్నలిస్టులు.**

**కవరేజీకి పిలిచి దాడి చేయడం ఏమిటీ : భీమయ్య**

**మోహన్ బాబు స్థాయి మరిచి దాడి చేశారా.. ?: దామోదర్ రెడ్డి, సూర్య నారాయణ, అంజయ్యగుప్త, ప్రేమ్ రాజ్, సూర్యకిరణ్ మండి పాటు**

బుద్వేల్, డిసెంబరు13(ప్రభాత ఉదయం): సినీనటుడు మోహన్ బాబు మీడియా ప్రతినిధుల పై దాడి చేయడాన్ని రాజేంద్రనగర్ నియోజకవర్గం ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా వర్కింగ్ జన్నలిస్టులు తీవ్రంగా ఖడించారు. విధి నిర్వాహణలో ఉన్న జర్నలిస్టుల పై దాడి చేసిన మోహన్ బాబు పై వెంటనే హత్యయత్నం కేసు నమోదు చేసి అరెస్ట్ చేయాలని వారు డిమాండ్ చేశారు. ఇటీవల జల్ పల్లి లోని తన నివాసంలో మోహన్ బాబు టివి9 రిపోర్టర్ లోగో లాక్కుని దాడి చేసిన విషయం విధితమే. కాగా, మోహన్బాబు దాడికి పాల్పడ్డ వైఖరిని ఖండిస్తూ శుక్రవారం ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షుడు బాలసుబ్రమణ్యం ఆధ్వర్యంలో అత్తాపూర్ పిల్లర్ నంబర్ 143 వద్దకు బారీగా జర్నలిస్టులు చేరుకున్నారు. అక్కడి నుంచి నల్ల బ్యాడ్జీలు ధరించి ఆర్టీవో కార్యాలయం వరకు నిరసర ర్యాలీ నిర్వహించారు. అనంతరం అర్ధవో కార్యాలయంలో మీడియా ప్రతినిధుల పై దాడిచేసిన మోహన్ బాబు పై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ ఒక వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా టియుడబ్ల్యూజె రాష్ట్ర దాడుల నివారణ కమిటీ సభ్యుడు అప్పారెడ్డిగూడెం భీమయ్య మాట్లాడుతూ, మోహన్ బాబు నివాసంలో కుటుంబ గొడవ జరుగుతున్న నేపథ్యంలో ఆయన కుమారుడు మీడియాను పిలిచి కవర్ చేయాలని కోరగా అక్కడికి వెళ్లిన వారి లోగోలు లాక్కొని దాడికి దిగడం ఏమిటని ప్రశ్నించారు. సమాజంలో ఉన్నత స్థాయిలో ఉన్న వ్యక్తి స్వయంగా దాడి చేయడం చాలా బాదాకరమన్నారు. ఇలాంటి చర్యలు పునరావృతం కాకుండా ప్రభుత్వం స్పందించి ప్రత్యేక జివోను జారీ చేసి జర్నలిస్టులకు రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. అనంతరం రాజేంద్రనగర్ సర్కిల్ టియుడబ్ల్యూజె అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మేకల దామోదర్ రెడ్డి, పగిడిమర్రి సూర్య నారాయణ, మాజీ అధ్యక్షులు బి.అంజయ్య గుప్త, ఎం ప్రేమ్ రాజ్, సలహాదారుడు పి సూర్యకిరణ్ తదితరులు మాట్లాడుతూ మోహన్ బాబు జర్నలిస్టుల పై దాడి చేయడం హేయమైన చర్య అన్నారు. జర్నలిస్టుల కారణంగా తారాస్థాయి కీర్తిని గడించిన సినీ నటుడు మోహన్ బాబు ఆ జర్నలిస్టుల పైనే దాడికి దిగడం, తీవ్రంగా గాయపరుచడం ఆయన వయస్సుకి, స్థాయికి తగదని గుర్తు చేశారు. తెలంగాణ జర్నలిస్టుల ఐక్యత ఏమిటో ఢిల్లీ వరకు తెలుసునని, మోహన్ బాబు జర్నలిస్టుల గుర్తించకపోవడం సబబు కాదన్నారు. అలాగే నిరసన కార్యక్రమానికి అధ్యక్షత వహించిన జర్నలిస్ట్ బాలసుబ్ర మణ్యం, సీనియర్ జర్నలిస్టులు కృష్ణ, బాబురావు, వెంకటయ్య, సుదర్శన్, బుచ్చన్న, అంజి తదితరులు మాట్లాడుతూ వెంటనే మోహన్ బాబుని అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. కవరేజీకి వెళ్లిన జర్నలిస్టుల పై ప్రత్యక్ష దాడులకు పాల్పడిన వారు ఎంతటి వారైన చట్టపరంగా శిక్షించాలని కోరారు. ఈకార్యక్రమంలో వర్కింగ్ జర్నలిస్టులు మహేష్, యు. శ్రీకాంత్, నర్సింహా, కె. అనిల్, బాలమురళీ ఎబిఎన్ కృష్ణ, విరాట్ న్యూస్ సిఈవో ప్రశాంత్ రెడ్డి, శివచరణ్ గౌడ్, తిరుమలేష్, గద్దె యాదగిరి, నాగేష్, ప్రవీణ్, దస్తగిరి, శిరందాను ప్రభాకర్, రామకృష్ణ, రవి, జాకీర్, మోసిన్, గణేష్, శ్రీకాంత్ గౌడ్, గోపాల్, మసూద్, ఎం.శ్రీనివాస్, కోట సాయి, ప్రశాంత్, మహేందర్ రెడ్డి, సందీప్, విజయ్‌పాల్గొన్నారు.

## రాజేంద్రనగర్ సర్కిల్‌లో చేపట్టనున్న జీయో ట్యాగింగ్ సర్వేకు సహకరించండి



వివిధ పార్టీల నాయకులతో సమావేశమైన డిప్యూటీ కమిషనర్ కె రవికుమార్



డిప్యూటీ కమిషనర్ కె రవికుమార్ తో సమావేశమైన మైలార్ దేవ్ పల్లి కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి

బుద్వేల్, డిసెంబరు13( ప్రభాత ఉదయం): రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలో ఉన్న సుమారు 94వేల నివాసాలకు నియో జియో సర్వీసెస్ ద్వారా జియో ట్యాగింగ్ నిర్వహించడానికి సన్నాహాలు చేస్తున్నామని, దానికి ప్రజా ప్రతినిధులు, రాజకీయ పార్టీల నాయకులు సహకరించాలని డిప్యూటీ కమిషనర్ కె. రవి కుమార్ తెలిపారు. శుక్రవారం రాజేంద్రనగర్ సర్కిల్ కార్యాయలంలో కార్పోరేటర్లు, వివిధ రాజకీయ పార్టీల నాయకులతో ఆయన సమావేశమైనారు. సర్కిల్ పరిధిలో చేపట్టనున్న జియోట్యాగింగ్ వివరాలను వారికి వెల్లడించారు. జియో ట్యాగింగ్ అనంతరం ప్రతి ఇంటికి డిజిటల్ యూనిక్ నెంబర్ ను ఇవ్వడం జరుగుతుందన్నారు. దాని ద్వారా అయా నివాసాల పూర్తి సమాచారం అందుబాటులోకి వస్తుందన్నారు. ప్రతి ఇల్లు ఎన్ని చదరపు గజాలలో ఉంది... ఎన్ని అంతస్థులు ఉన్నాయి.. ప్రస్తుతం వస్తున్న ఆస్తి పన్ను ఎంత ...పెరిగిన ఆస్తి పన్ను ఎంత అనే పూర్తి వివరాలను సేకరించడం జరుగుతుందన్నారు. ఆస్తి పన్ను పెంచడం జరుగదని, గృహ యజమానికి ఉన్న స్థలాన్ని బట్టి, ఇంటిని, ఇంటి అంతస్థులను బట్టి ఆస్తి పన్ను వేయడం జరుగుతుందన్నారు. అలా ఇంటింటికి వచ్చి సర్వే చేసినప్పుడు. ఎవరికైన అభ్యం తరాలు ఉన్నట్లయితే వారి నుంచి దరఖాస్తు తీసుకుని వారి అభ్యంతరాలకు నివృత్తి కల్పించడం జరుగుతుందన్నారు.

**ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారుల ఎంపిక**

రాజేంద్రనగర్ సర్కిల్ లో ప్రజా పాలన సందర్భంగా ఇందిరమ్మ ఇడ్ల కోసం దరఖాస్తు చేసుకున్న వారి ఇళ్ల వద్దకు జీహెచ్ఎంసీ సిబ్బంది వచ్చి వారికి ఇచ్చిన యాప్ ద్వారా వివరాలు తెలుసుకు ంటారని డిప్యూటీ కమిషనర్ కె. రవి కుమార్ తెలిపారు. అసలైన లబ్దిదారులు ఉంటే అక్కడిక్కడే వారి వివరాలను యాప్ లో ఓకే చేసి కలెక్టర్ కు పంపించడం జరుగుందన్నారు. స్థలం ఉండి ఇళ్లు కట్టుకోలేకపోయిన వారి వివరాలను సేకరించి ప్రభుత్వం దృష్టికి పంపించడం జరుగుతుం దన్నారు.

**ప్రభుత్వ పరంగా క్రిస్మస్ వేడుకలు నిర్వహించడానికి సన్నాహాలు**

రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలో ఎమ్మెల్యే సూచించిన రెండు చోట్ల, కార్పోరేటర్లు సూచించిన ఐదు చోట్ల కలిపి మొత్తం ఏడు కేంద్రాలలో సెమీ క్రిస్మస్ వేడుకలను నిర్వహించడానికి సన్నాహాలు చేస్తున్నామని డిప్యూటీ కమిషనర్ కె. రవి కుమార్ తెలిపారు. అందుకోసం వారు సిఫారుసు చేసిన సంఘాల తో వివరాలు సేకరించి మైనారిటీ కార్పోరేషన్ అధికారులకు పంపించడం జరిగిం దన్నారు. ఆయా డివిజన్లలో 10 చర్చీలు కలసి క్రిస్మస్ వేడుకలను నిర్వహించుకోవాల్సి ఉంటు ందన్నారు. అందుకోసం కావాల్సిన విందు ఏర్పాట్లకు ప్రభుత్వం ఆర్థిక సహకారం అందజేస్తుం దన్నారు. ఈ కార్యక్రమంలో మైలార్ దేవుపల్లి డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి, మజ్లిస్ నాయకులు నవాజుద్దీన్, ఇస్మాయిల్, అమ్మద్, కాంగ్రెస్ నాయకుడు ఎన్. దనుంజయ తదితరులు పాల్గొన్నారు.



ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ను కలసిన ప్రేమావతి పేట్ బస్తీ ప్రజలు

## ప్రేమావతిపేట్ నుంచి వ్యవసాయ విశ్వవిద్యాలయంలోకి రహదారిని వదలాలి

బుద్వేల్, డిసెంబరు13( ప్రభాత ఉదయం): ప్రేమావతిపేట్ నుంచి వ్యవసాయ విశ్వవిద్యాలయం లోకి వెళ్లడానికి గతంలో ఉన్న రోడ్డును అలాగే వదలాలని ఆ బస్తీ ప్రజలు శుక్రవారం రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాశ్ గౌడ్ ను కలసి విన్నవించుకున్నారు. ఎన్నో సంవత్సరాల నుంచి ప్రేమావతిపేట్ నుంచి ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయంలోకి రాకపోకలు సాగించడానికి వీలుగా ఉన్న రోడ్డును మూసివేస్తుండటంతో శుక్రవారం ప్రేమావతిపేట్ కు చెందిన వందలాది ప్రజలు రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాశ్ గౌడ్ను మైలార్దేవుపల్లిలోని ఆయన నివాసం లో కలసి రోడ్డును తెరిపించాలని కోరారు. ప్రేమావతిపేట్ జై భీమ్ జై రామ్ సంఘం అధ్యక్షుడు గోల్కొండ రాజ్ కుమార్, ప్రధాన కార్యదర్శి ఎడ్లకాడి సూర్యం ఆధ్వర్యంలో స్థానికులు ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్ ను కలసి తమ భాదలు వివరించారు. గోడ పెట్టడం వల్ల చుట్టు తిరిగి వ్యవసాయ విశ్వవిద్యాలయంలోకి రావాల్సి వస్తుందన్నారు. అలా కాకుండ గేటు ఏర్పాటు చేసి స్థానికులు రాకపోకలు సాగించడానికి, వాహనాలు వెళ్లడానికి వీలుగా చూడాలన్నారు. దానికి స్పందించిన ఎమ్మెల్యే టి.ప్రకాశ్ గౌడ్ త్వరలోనే వీసీ ప్రొఫెసర్ అల్దాస్ జానయ్యతో సమావేశం ఏర్పాటు చేయించి సమస్యకు పరిష్కారం చూపుతానన్నారు. ఎమ్మెల్యేను కలసిన వారిలో స్థానిక నాయకులు నత్తి దనుంజయ్, మజ్జిగ నర్సింహ్మా యాదవ్, టి.రవి ముదిరాజ్, గోల్కొండ సునంద, ఎడ్లకాడి సరస్వతి, మీసాల పెం టమ్మ తదితరులు ఉన్నారు.



రాజేంద్రనగర్ విద్యుత్ డి ఈ రత్నాకరావును సన్మానిస్తున్న ఉద్యోగుల 1104 యూనియన్ ప్రతినిధులు

## ఉద్యోగుల సమస్యలు పరిష్కరించండి

**1104 యూనియన్ సెక్రటరీ మహమ్మద్ అజీమ్**

రాజేంద్రనగర్, డిసెంబర్ 13(ప్రభాత ఉదయం) ఆ పరిష్కృతంగా ఉన్న ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని టీజీఎస్పీడీసీఎల్ 1104 ఉద్యోగ సంఘం రాజేంద్రనగర్ డివిజన్ అధ్యక్షులు శ్రీహరి, కార్యదర్శి అజీమ్ లు కోరారు. శుక్రవారం శివరాంపల్లి లోని విద్యుత్ డివిజన్ కార్యాలయంలో డిఈ రత్నాకర్ రావు ను కలిసి కోరారు. అందుకు రత్నాకర్ రావు సానుకూలంగా స్పందించారని యూనియన్ ప్రతినిధులు తెలిపారు. రాష్ట్ర ఉపాధ్యక్షుడు జివి బాబురావు, అడిషనల్ సెక్రటరీ రమణ, వర్కింగ్ ప్రెసిడెంట్ డి శ్రీనివాస్, బి.వెంకటేశ్వరరావు లు డిఈ రత్నాకర్ రావు ను ఈనెల 17వ తేదీన జరగనున్న సర్వసభ్య సమావేశానికి హాజరు కావాలని కోరారు.



ఏడీఈ రమేష్‌ను సన్మానిస్తున్న ఉద్యోగులు

## శంషాబాద్ విద్యుత్ సబ్ డివిజన్ ఏడిఇ రమేష్‌ను సన్మానించిన 1104 యూనియన్ నాయకులు

శంషాబాద్, డిసెంబర్ 13(ప్రభాత ఉదయం) శంషాబాద్ విద్యుత్ సబ్ డివిజన్ ఏడిఈగా పదవి బాధ్యతలు స్వీకరించిన రమేష్ ను రాజేంద్రనగర్ డివిజన్ విద్యుత్ ఉద్యోగుల 1104 సంఘం ఆధ్వర్యంలో శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ డివిజన్ కార్యదర్శి అజీమ్, డివిజన్ వర్కింగ్ ప్రెసిడెంట్ డి.శ్రీను, డివిజన్ అదనపు కార్యదర్శి రమణ, షాపూర్ సిబ్బంది రాజేష్ వినోద్ భిక్షపతి, మహేందర్, భిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలలకు చేయూత

బుద్వేల్, డిసెంబరు1(ప్రభాత ఉదయం): సర్కారీ బడిని సంస్కరించే క్రమంలో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన అమ్మ ఆదర్శ పాఠశాలల పథకానికి సామాజిక మద్దతు లభిస్తున్నది. పాఠశాలలకు మౌళిక వసతుల కల్పన పథకం ముఖ్య లక్ష్యంగా కొన్ని సంస్థలు ముందుకు వస్తున్నాయి. అందులో బాగంగా అత్తాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రౌడ్ టేబుల్ ఇండియా అనే సంస్థ మధ్య వర్ధిత్వంతో ఫ్రాంక్లిన్ టెంప్లేషన్ ఇన్వెస్ట్మెంట్స్ అనే సంస్థ సహకారంతో నాలుగు తరగతి గదుల నిర్మాణంతో పాటు విశాలమైన ప్రాంగణంలో మరుగుదొడ్లు నిర్మించడానికి ముందుకు వచ్చారు. ఆ పనులకు శనివారం భూమి పూజ చేయనున్నారు. దీంతో పాఠశాల ప్రధానోపాద్యాయురాలు శ్రీలత, ప్రోగ్రెసివ్ రికగ్నైజ్డ్ టీచర్స్ యూనియన్ రాజేంద్రనగర్ మండల ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ సాగర్ హర్షం వ్యక్తం చేశారు. శిథిలావస్థలో ఉన్న పాఠశాల భవనంలోని తరగతి గదులను కూల్చివేసి ఆ ప్రాంతంలో నాలుగు తరగతి గదులను నిర్మించడానికి ముందుకు వస్తున్న ఫ్రాంక్లిన్ టెంప్టేషన్ ఇన్వెస్ట్మెంట్ సంస్థ సభ్యులకు కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు తెలిపారు.

**బుద్వేల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కంటి పరీక్షలు :**

బుద్వేల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం ఐసీఐసీఐ బ్యాంకు సిబ్బంది సహకారంతో అగర్వాల్ కంటి ఆసుపత్రి ఆద్వర్యంలో 6వ తరగతి నుంచి 10వ తరగతి విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించారు.



సమావేశం లో పాల్గొన్న బీజేపీ నాయకులు

## ఈ నెల 17 నుంచి బీజేపీ బూత్ కమిటీల ఏర్పాటు

బుద్వేల్, డిసెంబరు13 (ప్రభాత ఉదయం): డిసెంబరు 17 నుంచి రాజేంద్రనగర్ నియోజకవర్గం లో బీజేపీ బూత్ కమిటీలను ఏర్పాటు చేయనున్నట్లు రంగారెడ్డి జిల్లా బీజేపీ సంస్థాగత ఎన్నికల అధికారి అశోక్ రెడ్డి తెలిపారు. శుక్రవారం రాజేంద్రనగర్ అసెంబ్లీ నియోజకవర్గం బీజేపీ కన్వీనర్ పొన్నమోని మల్లేశ్ యాదవ్ అధ్యక్షతన ఉప్పర్ పల్లిలోని పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. బూత్ కమిటీ ల ఏర్పాటు అనం తరం మండల, సర్కిల్ కమిటీ లను వేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ రం గారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి వై.శ్రీధర్, కార్యదర్శి ఎం.కొమురయ్య, బొక్క బాల్ రెడ్డి, ఎస్.జయానంద్ రెడ్డి, ఎస్.వెంకటేశ్, ఎస్.విజయ్ కుమార్, అడికె జనార్దన్, విక్రమ్ చారి, రావుల జగన్, బండారి బాలక్రిష్ణ, శ్రీకాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

